సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 31: మైనారిటీ విద్యార్థులకు చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కీమ్ స్కాలర్‌షిప్ కింద ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి తెలిపారు. జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు గడువు ఉంటుందన్నారు. విదేశాలలో ఉన్నత విద్య (పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ) చదువుతున్న మైనారిటీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ) విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజీలాండ్ వంటి విదేశీ దేశాల్లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో ఈ ఏడాది 1 జనవరి నుంచి జూన్ 30 వరకు పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ అధ్యయనాలలో ప్రవేశం పొందిన వారు అర్హులన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారు నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు www.telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్‌లో సమర్పించి అందుకు సంబంధించిన హార్డ్‌కాపీను కలెక్టరేట్‌లోని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20లక్షలతో పాటు వన్‌వే విమాన చార్జీ పేరిట రూ.60వేలు ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 7993357089, 9440970730 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

'పీయూ'ను ప్రథమ స్థానంలో నిలపాలి

● వైస్‌చాన్స్‌లర్‌ను సన్మానించిన బీసీటీఏ నాయకులు

వీసీని సన్మానిస్తున్న బీసీటీఏ రాష్ట్ర, జిల్లా నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 31: రాబోయే రోజుల్లో పాలమూరు విశ్వవిద్యాలయాన్ని అన్నిరంగాల్లో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలపాలని బీసీటీఏ రాష్ట్ర, జిల్లా నాయకులు కోరారు. శనివారం పీయూ పరిపాలన భవనంలో వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్‌ను కలిసి ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్, న్యాయ కళాశాలలు ప్రారంభించడం చాలా సంతోషమన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కలిగే కోర్సులను ప్రారంభించాలని కోరారు. తద్వారా యువత వారి కాళ్లపై వారు నిలబడేటట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, ఉపాధ్యక్షులు రాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

చిల్వేరులో స్ప్రింక్లర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల(మిడ్జిల్), మే 31: మిడ్జిల్ మండలంలోని చిల్వేరుకు చెందిన రైతులకు శనివారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిల్వేరులో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75శాతం సబ్సిడీతో 18మంది రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తుంపర సేద్యంతో తక్కువ నీటితో పంటలను పండించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తక్కువ నీటివనరులు ఉన్న రైతులు తుంపర సేద్యంతో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగుచేసి మంచి లాభాలు పొందవచ్చన్నారు. అదేవిధంగా తుంపర సేద్యంతో పంటలు పండిస్తే అధిక దిగుబడులు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మహేందర్, మహీంద్రా కంపెనీ ఏరియా మేనేజర్ పాషా, ఎంపీడీవో, ఎంపీవో జగదీశ్, మార్కెట్ చైర్మన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, నాయకులు రబ్బానీ, వెంకటయ్య, సత్యనారాయణ, గజేంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

కందూరు రామలింగేశ్వరస్వామికి ఈగల బెడద

మూసాపేట(అడ్డాకుల), మే 31: దక్షిణ కాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఈగల బెడద తప్పడం లేదు. ఆలయ ప్రాంగణంతోపాటు పరిసరాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు ఈగలు జీవ్వుమంటున్నాయి. అక్కడికి వచ్చే భక్తులు ఈగలతో అవస్తలు పడుతున్నారు. స్వామివారి ప్రధాన గర్భాలయంలో కూడా ఈగలు గుంపులు గుంపులుగా ఉండడంతో నైవేద్యంతోపాటు తీర్థ ప్రసాదాలపై ఈగలు వాలుతున్నాయి. అసలే వర్షా కాలం మొదలైంది. సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతో రోజురోజుకు ఈగలు పెరుగుతున్నాయి. అయితే ఆలయ సమీపంలోనే వెంకటేశ్వర కోళ్ల పరిశ్రమ ఉండడంతోనే ఈగలు ఎక్కువగా వస్తున్నాయి. గతంలో ఆ పరిశ్రమ వారే ఈగల నివారణకు మందుల పిచుకారీ చేసే వారని, రానురానుంతగా పట్టించుకోకపోవడంతో కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో ఈగల గుంపు పెరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన ఈగలబెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా! నా క్లయింటు అయిన శ్రీమతి కె.రాజేశ్వరి భర్త: కె.ఈశ్వరయ్య చారి, తేది: 05-05-2025 వ రోజున తన స్వంత ఓరిజనల్ లింగ్ రిజిష్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ ధస్తావేజు నెం. 5773/2004, తేది: 16-12-2004 వ రోజున సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మహబూబ్‌నగర్ గారు ఇచ్చిన ధస్తావేజు, నా క్లయింట్ ఏనుగొండ నుండి బి.కె.రెడ్డి కాలనీ హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్‌కు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఓరిజనల్ రిజిష్టర్డ్ ధస్తావేజు తప్పిపోయినది. ఈ యొక్క ధస్తావేజు ఆస్తి ప్లాట్ నెం. 25, 2వ అంతస్తు, ప్లాట్ నెం.1, సర్వేనెం.87 యుపి క్రిష్టియన్‌పల్లి హో/o. మహబూబ్‌నగర్ టౌన్ మున్సిపాలిటీ పరిధిలో కలదు. నా క్లయింట్ యొక్క రిజిష్టర్డ్ ధస్తావేజు పడిపోయినందున రూరల్ పోలీస్‌స్టేషన్, మహబూబ్‌నగర్, మీ-సేవ ద్వారా పోలీస్ స్టేషన్‌కు తప్పిపోయిన రిజిష్టర్డ్ ధస్తావేజు, ధరఖాస్తు నెం. 152029052518055732 74, తేది: 29-05-2025 పి.యస్.రూరల్ మహబూబ్‌నగర్ నందు వెతికి ఇచ్చుటకు కోరనైనది ఇట్టి ఒరిజనల్ లింగ్ రిజిష్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ ధస్తావేజు నెం. 5773/2004.

SYED FAQURUDDIN B.com., LL.B (Spl), Advocate, Office: H.No.1-10-38,, shashabgutta, Mahabubnagar. Cell No.9849177932

మాట్లాడుతున్న సెకండ్ అడిషనల్ ఎక్సైజ్ జడ్జి రవిశంకర్

నవాబ్‌పేటలో పొగాకు నివారణపై అవగాహన కల్పిస్తున్న డా.శ్రావణ్‌కుమార్

పొగాకు సేవనంతో కుటుంబాలు నాశనం

● సెకండ్ అడిషనల్ ఎక్సైజ్ జడ్జి రవి శంకర్
● పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ, మానవహారం

మహబూబ్‌నగర్, మే 31: పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాలు సేవించడం ద్వారా చాలా కుటుంబాలు నాశనమవుతున్నాయని సెకండ్ అడిషనల్ ఎక్సైజ్ జడ్జి రవిశంకర్ అన్నారు. మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణ ఆరోగ్య కేంద్రం రామయ్యబౌళిలో ర్యాలీ, మానవహారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు వాడడంతో మానసికంగా, ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్ట పోతున్నాయని తద్వారా ఎన్నో సామాజిక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రొడక్టు చట్టం 2003 ప్రకారం సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం 4,5,6,ఎ , 6బి సెక్షన్‌ల గురించి వివరించారు. పీఈపీఏ 2019 గురించి వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కృష్ణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు వాడడంతో ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్‌లే కాకుండా ఇతర శరీర భాగాలకు కూడా క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం ఉందని సంబంధ వ్యాధులు, పక్షవాతం, రక్తపోటు, మధుమేహం సంభవిస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఆకర్షితులు కాకుండా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖతోపాటు సమాజంలోని అందరు పౌరులు, ఇతర శాఖల సమన్వయంతో పనిచేయాల్సిన బాధ్యత ఉన్నదని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు శశికాంత్, భాస్కర్ నాయక్, వైద్యాధికారులు గౌతమ్, శివ కుమార్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు రవీంద్ర నాయక్, యేగేశ్వర్ రాజ్‌యాదవ్, మల్లారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, హెల్త్ ఎడ్యుకేటర్‌లు రాజగోపాల చారి, నాగరాజు శెట్టి, భాస్కరా చారి, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకును అరికడుదాం

నవాబ్‌పేట, మే 31: క్యాన్సర్‌కు కారకమైన పొగాకును అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో శనివారం పొగాకు నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశానికి శ్రావణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. పొగాకు వాడకంతో అనేక అనర్థాలు తలెత్తుతున్నాయని వివరించారు. పొగాకు నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు, రాఘవేందర్, శరభలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే అత్యున్నతమైన విద్య

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పదిలో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే, విద్యాశాఖ అధికారులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 31: ప్రభుత్వ కళాశాలల్లోనే అత్యున్నత వైద్య విద్య అందుతోంది.. నిష్ణాతులైన అధ్యాపకులు అందుబాటులో ఉంటారు.. పదో తరగతి పాసైన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు శనివారం కలెక్టరేట్‌లో కేరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో మట్టిలో మాణిక్యాలుగా ఎందరో విద్యార్థులు ఉన్నారని కాస్తా ప్రోత్సహిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎఫ్‌సెట్, నీట్ కోచింగ్ పొంది ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో 114 మందికి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా.. తప్పక కల్పిస్తామని హామీ ఇచ్చారు. గతేడాది కంటే ఈ ఏడాది పదిలో ఉత్తీర్ణత శాతం పెరిగినా.. ఇంకా కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందన్నారు. అలాంటి పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో 500మార్కులు పైన వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. రానున్న రెండు సంవత్సరాలు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, బాయ్స్‌కాలేజ్ ప్రిన్సిపాల్ భగవంతచారి, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ డబుల్ బెడ్రూం నగర్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

మహబూబ్‌నగర్, మే 31: కేటీఆర్ డబుల్ బెడ్రూం నగర్‌లో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం తెల్లవారు జామున ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. ఎస్పీ డీ జానకి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం రూరల్ పరిధిలో కేటీఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వద్ద కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు చేశారు. కేటీఆర్ నగర్‌లోని దాదాపు 450 ఇళ్లను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ కట్టుదిట్ట చర్యలు తీసుకుంటోంది. క్రిమినల్ మూకలు, చోరీలకు పాల్పడే గుంపులపై నిరంతరంగా నిఘా కొనసాగుతోంది. ప్రజలు పోలీసులతో కలిసి సహకరించి భద్రతా వాతావరణం ఏర్పడేలా చేయాలన్నారు. జిల్లా ప్రజల రక్షణే మా లక్ష్యమన్నారు. ఈ తనిఖీల్లో సరైన ఆధారాలు లేని 23 ద్విచక్రవాహనాలు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో రూరల్ సీఐ గాంధీ నాయక్, వన్‌టౌన్ సీఐ అప్పయ్య, ఎస్సైలు విజయ్ కుమార్, హన్వాడ, కోయిలకొండ ఎస్సైలు తిరుపాజీ, పీఎస్‌ఐ , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ డబుల్ బెడ్రూం నగర్‌లో ఇండ్లను తనిఖీ చేస్తున్న పోలీసులు

కుటుంబసర్వే పారితోషికం ఇవ్వాలి

నారాయణపేట రూరల్, మే 31 : సమగ్రకుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఇప్పటివరకు పారితోషికం చెల్లించలేదని, వెంటనే సిబ్బందికి చెల్లించాలని శనివారం జిల్లాప్లానింగ్ అధికారి యోగానంద్‌కు తపస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై రాష్ట్రఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి పారితోషికం అందేలా చర్యలు తీసుకుంటానని యోగానంద్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తపస్ కార్యదర్శి నరసింహా, రవి కుమార్, చిన్నసింహా, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 4న నిర్వహించాల్సిన ప్రజావాణి రద్దు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 31: దివ్యాంగులు, వయోవృద్ధుల వెసులుబాటులో భాగంగా ప్రతినెలా మొదటి బుధవారం జరిగే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీన జడ్చర్లలో అలింకో గుర్తింపు శిబిరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

పునరావాసానికి దరఖాస్తు చేసుకోవాలి

● పేట ఆర్డీవో రాంచందర్‌నాయక్

మాట్లాడుతున్న ఆర్డీవో రాంచందర్‌నాయక్

ఊట్కూర్, మే31: నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా పూర్తిగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వం నుంచి పునరాశ్రయ ప్రయోజనాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని నారాయణపేట ఆర్డీవో రాంచందర్‌నాయక్ పేర్కొన్నారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూసేకరణ సర్వే పూర్తి కావడంతో ఊట్కూర్, పులిమామిడి, ఎడవెల్లిలో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఓపెన్ కెనాల్, పైపులైన్, సంప్ హౌస్ నిర్మాణానికి భూ సేకరణ సర్వే పూర్తి చేశామని, ఆయా గ్రామాల్లో రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్నామని, రైతుల సూచనల మేరకు మరోమారు భూ సర్వే నిర్వహించి ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వ్యవసాయ భూముల విలువ బాగా పెరిగిందని, మార్కెట్ విలువ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతిరైతుకు ఎకరాకు రూ.60లక్షల పరిహారం అందించాలని, అలాగే ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవి, ఆర్ ఐలు కృష్ణారెడ్డి, వెంకటేశ్, ఏవో గణేశ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

పందులను తరలించాలి

జడ్చర్ల, మే 31: పట్టణంలో రోజురోజుకు పందుల సంఖ్య పెరుగుతుండడంతో వాటి నివారణపై శనివారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి పందుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో పందులు అధికంగా తిరగడం జరుగుతుందని, వర్షాకాలం వచ్చినందున పందుల స్వైరవిహారంతో ప్రజలు అనారోగ్యాలబారిన పడే అవకాశం ఉందని, అందుచే పందులను పూర్తిగా నివారించాలని సూచించారు. జడ్చర్ల మున్సిపాలిటీలో ఎక్కడకూడా పందులు తిరగరాదని, పందులు తిరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణంలో ఉన్న పందులను పట్టుకుని బయటిప్రాంతాలకు తరలించాలని సూచించారు.

రాజీవ్ యువవికాసానికి పైరవీలజోరు

ధన్వాడ, మే 31 : జూన్2న రాజీవ్ యువవికాసం లబ్ధిదారులు ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆధికార పార్టీ నాయకులను యువకులు ఆశ్రయిస్తున్నారు. దీంతో తమకు అనుకూలంగా ఉన్న వారి పేర్లను ఎంపిక చేయాలని ఆధికార పార్టీ నాయకులు అధికారుల ఒత్తిడి చేస్తున్నారు. తమ కార్యకర్తకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జోరుగా పైరవీలు చేస్తున్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు చెప్పిన పేర్లు వస్తాయని తమపేర్లు రావని బహిరంగంగా విమర్శిస్తున్నారు.

జనరల్ దవాఖాన మార్పు

నారాయణపేట టౌన్, మే 31 : పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన ఇటీవల కురిసిన వర్షాలకు మరమ్మతులకు గురికావడంతో అప్పక్‌పల్లి సమీపంలోని మెడికల్ కళాశాల భవన సముదాయంలోకి జనరల్ దవాఖానను మార్చినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ఐసీయూ, సోమవారం నుంచి ఔట్ పేషంట్స్, ఇన్‌పేషంట్స్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. గర్భిణులు, చిన్నపిల్లల సేవలను మంగళవారం నుంచి అందిస్తామని తెలిపారు. జూన్ 3 మంగళవారం నుంచి కొన్ని రోజుల పాటు ఆపరేషన్స్ అవసరమైన వారికి మహబూబ్‌నగర్‌లోని జనరల్ దవాఖాన రెఫర్ చేస్తామని తెలిపారు. ఈ మార్పులను గమనించి సహకరించాలని కోరారు.

ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

మక్తల్, మే 31: మండలంలోని గొల్లపల్లి టర్నింగ్ వద్ద ట్రాక్టర్ బోల్తా పడి పెను ప్రమాదం తప్పిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మాగనూరు మండలం నేరడగంకు చెందిన రైతు సురేశ్ శనివారం ఉదయం మరికల్ మండల కేంద్రానికి వెళ్తుండగా.. మక్తల్ మండలం గొల్లపల్లి క్రాస్‌రోడ్ వద్ద అకస్మాత్తుగా ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని పేర్కొన్నారు.

ఎస్‌బీఐ ఏర్పాటు చేయాలి

ధన్వాడ, మే 31 : మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఎస్‌బీఐ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ చిట్టెం దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సమావేశంలో మాట్లాడుతూ.. కొండపర్తిలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఉన్న సరైనసేవలు అందడం లేదని, కిష్టాపూర్‌లో ఎస్‌బీఐ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు, వ్యాపారస్థులకు అనువుగా ఉంటుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

మరికల్, మే 31 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తామని పెద్దచింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గోవర్ధన్‌గౌడ్ సూచించారు. శనివారం పాఠశాలలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, యువకులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైన విద్యార్థులకు క్రీడాసామగ్రి

విద్యార్థులను సన్మానించిన డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

జడ్చర్ల టౌన్, మే 31: సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జూన్1వ తేదీన జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో సబ్ జూనియర్ అండర్-8,10,12 విభాగంలో రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు జడ్చర్లకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం జడ్చర్లలోని ఎర్రసత్యం మినీస్టేడియం మైదానంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి సౌజన్యంతో రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బూట్లు, వాలీబాల్, నెట్(క్రీడా సామాగ్రి)ని అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కరాటే శ్రీను, వెంకటయ్య, కోచ్ శ్రీనివాస్, ఖాజా, జయరాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

మక్తల్, మే 31: మక్తల్ నియోజకవర్గ కేంద్రంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నటువంటి వారిని అడ్డుకొని చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మక్తల్ మండలం దాసరి దొడ్డి, మాగనూరు మండలంలోని వర్కూర్, మాగనూర్, కృష్ణ మండలంలో కృష్ణానది తీరంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారినిపై వెంటనే చట్టపరంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంతోపాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలు వారికి పుష్కలంగా ఉండడంతో ఇసుక అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తూ ఎంతోమంది ప్రాణాలను బలి గొంటున్న వారిని చట్టపరంగా శిక్షిస్తేనే తదుపరి చర్యలు జరగబోవని పేర్కొన్నారు. ఇసుకాసురుల అక్రమ ఆగడాలతో టిప్పర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో ఇసుక లోడుతో వెళ్తుండడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, అధికారులు వారిపై చర్యలు తీసుకొని వెంటనే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

చికిత్సపొందుతూ యువకుడు మృతి

శివారెడ్డి (ఫైల్)

మరికల్, మే 31 : చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మే15న రాత్రి రెండు బైక్‌లను కారును ఢీకొట్టింది. ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా మరికల్‌కు చెందిన శ్రీనివాసులు అదేరోజు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహబుబ్‌నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం ఉండ్యాల గ్రామానికి చెందిన శివారెడ్డికి తీవ్రగాయాలు కాగా హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్సపొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై రాము తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరుపిల్లలు ఉన్నారు.

తీగల్‌పల్లిలో బాలుడు..

నవాబ్‌పేట, మే 31: మండలంలోని తీగల్‌పల్లికి చెందిన పది నెలల చిన్నారి అనే బాలుడు హైదరాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. తీగల్‌పల్లికి చెందిన బాలుడు ఈనెల 15వ తేదీన వారి ఇంట్లో స్నానానికి పెట్టిన నీటి బకెట్ మీద వేసుకోవడంతో తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ దవాఖానకు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. బాలుడి చిన్నాన్న ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN